జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
మంగళవారం | 25 | ఫిబ్రవరి | 2025 ◆ పేజీలు : 7

# ష్...గప్ చుప్..

- పోలింగ్ సందర్భంగా ప్రచారం నిషేధం
- 48 గంటలపాటు సైలెన్స్ పీరియడ్
- ఎన్నికలు పూర్తయ్యే వరకు 144 సెక్షన్ అమలు
- బల్క్ ఎస్ఎంఎస్ లు పంపడం నిషేధం
- ఎన్నికల మార్గదర్శకాలు పాటించాలి
- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు
- జిల్లా ఎన్నికల అధికారి: జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్




2 లో...




# క్వీన్స్ లాండ్ (ఆస్ట్రేలియా) లో..
# కీలక ఖనిజాల ఉత్పత్తి రంగంలో అవగాహన

- 11 రకాల కీలక ఖనిజాల ఉత్పత్తికి పరస్పర సహకారం
- తెలంగాణ-క్వీన్స్ ల్యాండ్ ల సంయుక్త మైనింగ్ కు నోడల్ ఏజెన్సీగా సింగరేణి
- సింగరేణిలో అధికోత్పత్తి, ఆధునిక రక్షణ సాంకేతికత, శిక్షణలో క్వీన్స్ లాండ్ సహకారం
- క్వీన్స్ ల్యాండ్ రాష్ట్ర ప్రతినిధి బృందంతో జరిగిన సమావేశంలో
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్కమల్లు
- కీలక ఖనిజాలు, మైనింగ్ రంగంలో తెలంగాణకు పూర్తి సహకారం - క్వీన్స్ లాండ్ మంత్రి రోస్ బేట్స్

**కొత్తగూడెం సింగరేణి, ఫిబ్రవరి 24, ప్రజాజ్యోతి :** భారతదేశంలో కీలక ఖనిజాల మైనింగ్ లో తెలంగాణ రాష్ట్రం ప్రధాన భూమిక పోషించనుందని, ఈ నేపథ్యంలో క్వీన్స్ లాండ్ (ఆస్ట్రేలియా) ప్రభుత్వంతో కీలక ఖనిజాల టెక్నాలజీ, మైనింగ్ రంగంలో పరస్పర సహకారం, భాగస్వామ్యానికి ముందడుగు వేయడం గొప్ప శుభ పరిణామమని, ఇది తెలంగాణ రాష్ట్ర మైనింగ్ చరిత్రలో కీలక మైలురాయిగా నిలిచిపోనున్నదని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి , ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు పేర్కొన్నారు. ఈ విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి క్వీన్స్ లాండ్ బృందానికి తన అభినందనలు తెలియజేశారని పేర్కొన్నారు. సోమవారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో క్వీన్స్ ల్యాండ్ (ఆస్ట్రేలియా) రాష్ట్ర ఆర్థిక, వాణిజ్య, ఉపాధి, శిక్షణ శాఖ మంత్రి

మిగతా 2 లో...

## అర్హులైన గిరిజన కుటుంబాల సమస్యల పరిష్కారం కోసం కృషి : ఐటీడీఏ పీవో రాహుల్



**భద్రాచలం, ఫిబ్రవరి 24 ప్రజాజ్యోతి :** గిరిజన గ్రామాల్లో అర్హులైన గిరిజనుల సమస్యల కోసం వచ్చేటప్పుడు దరఖాస్తు ఫారంతో గుర్తింపు పత్రాలు పొందుపరిచి తీసుకువస్తే అర్హులందరికీ సంక్షేమ పథకాలు వర్తింపచేసేందుకు కృషి చేస్తామని ఐటీడీఏ పీవో రాహుల్ అన్నారు. సుదూర గిరిజన ప్రాంతాల నుంచి వివిధ సమస్యలపై గిరిజన దర్బార్ లో సమస్యలు విన్నవించుకునేందుకు వచ్చిన గిరిజనుల సమస్యలను యూనిట్ అధికారులు తక్షణమే పరిష్కరించేలా చొరవ చూపాలని ఐటీడీఏ పీవో రాహుల్ అన్నారు. సోమవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్ లో ఆదివాసీ గిరిజన గ్రామాల నుంచి వచ్చిన గిరిజనుల నుంచి అర్జీలు స్వీకరించి తన పరిధిలో ఉన్నవాటిని వెంటనే పరిష్కరించి మిగిలిన వాటిని సంబంధిత అధికారులకు పంపి గిరిజన కుటుంబాలకు జీవనోపాధి పెంపొందించేందుకు యూనిట్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. పోడు భూములు, వ్యక్తిగత సమస్యలు, స్వయం ఉపాధి

మిగతా 2 లో...

## బీసీ గురుకుల పాఠశాల విద్యార్థులకు
# నాణ్యమైన భోజనం కరువు

- ప్రిన్సిపల్ ప్రవర్తన సరిగా లేకపోవడమే సమస్యలకి నిలయం
- వెంటనే ప్రిన్సిపల్ ని సస్పెండ్ చేయాలి
- తక్షణమే ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ స్పందించాలి
- ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నాయకులు మునిగాలా శివప్రశాంత్



2 లో...

## ష్...గప్ చుప్..

**కొత్తగూడెం, ఫిబ్రవరి 24, ప్రజాజ్యోతి :**

ఈ నెల 27న జరిగే నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జరుగనున్న నేపథ్యంలో 48 గంటల నిశ్శబ్ద వ్యవధి (సైలెన్స్ పీరియడ్) అమలులో ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సైలెన్స్ పీరియడ్ లో భాగంగా 25వ తేదీ సాయంత్రం 4.00 గంటల నుండి 27వ తేదీ సాయంత్రం 4.00 గంటల వరకు బహిరంగ సభలు, ఊరేగింపులు సమావేశాలు నిర్వహించడం, ప్రచారం చేయడం, ఎలాంటి అభ్యంతకరమైన, రాజకీయపరమైన అంశాలతో కూడిన సంక్షిప్త సందేశాలు, బల్క్ ఎస్ఎంఎస్ పంపడంపై ఎన్నికల సంఘం నిషేధం విధించడం జరిగిందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని సైలెన్స్ పిరియడ్ లో ఎవరు కూడా రాజకీయపరమైన ఎస్.ఎం.ఎస్ లు, బల్క్ ఎస్ఎంఎస్ లను పంపకూడదని, బహిరంగ సభలు, ఊరేగింపులు, సమావేశాలు నిర్వహించకూడదని, ప్రచారం చేయరాదని కలెక్టర్ సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే సందేశాలను నిశితంగా పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. సైలెన్స్ పీరియడ్ లో నిషేధ ఉత్తర్వులను ఉల్లంఘిస్తే విచారణ జరిపి ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951, ఎన్నికల ప్రవర్తనా నియమావళి 1961 ప్రకారం జారీ చేయబడిన సూచనలు, ఆదేశాల మేరకు బాధ్యులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. 48 గంటల సైలెన్స్ పీరియడ్ సమయంలో జిల్లాయేతర వ్యక్తులు ఎవరు కూడా జిల్లాలో ఉండవద్దని స్పష్టం చేశారు. ఎఫ్ఎస్టి, ఎంసీసీ, టీం సభ్యులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలు ముగిసే వరకు ఎన్నికలు నిర్వహించే ఆయా జిల్లాలలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను పాటించాలని, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెల్లడించారు.

## అర్హులైన గిరిజన కుటుంబాల సమస్యల పరిష్కారం కోసం కృషి

(మొదటి పేజీ తరువాయి...)

పథకాల రుణాలు, పట్టాభూములకు రైతుబంధు, జీవనోపాధి పెంపొందించేందుకు ఆర్థికసాయం, ట్రైకార్ సబ్సిడీ రుణాలు, ఇసుక సొసైటీల ఏర్పాటుకు, సోలార్ విద్యుత్ కనెక్షన్లు ఇప్పించడానికి, దీర్ఘకాలిక రోగాలకు వైద్యం చేయించుకునేందుకు ఆర్థిక సాయం, గురుకులం సీట్లు, పై చదువులకు ఆర్థికసాయం కోసం అర్జీలు వచ్చినట్లు తెలిపారు. గిరిజనదర్బార్లో వచ్చిన అర్జీలు ఆన్లైన్ చేయించి ప్రత్యేక రిజిస్టర్ లో నమోదు చేసి ప్రతి గిరిజన కుటుంబానికి విడతల వారీగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు కృషిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్ , డీడీ మణెమ్మ, ఎస్టీసీ రవీంద్రనాథ్, గురుకులం ఆర్సీవో నాగార్జున రావు, ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ చంద్రశేఖర్, ఏవో సున్నం రాంబాబు, అగ్రికల్చర్ ఎస్వో భాస్కరన్, ఏపీవో పవర్ వేణు, ఆర్వోఎస్ఆర్ డిటీ లక్ష్మి నారాయణ, ఎస్టీఆర్ డిటీ మణిదర్, మేనేజర్ ఆదినారాయణ, జీసీసీ డీఎం విభాగం భార్గవి, ఐసీడీఎస్ సూపర్వైజర్ రాజేశ్వరి, హెచ్ఐవో లింగానాయక్, జేడీఎం హరికృష్ణ, మిషన్ భగీరథ ఏఈఈ నారాయణరావు, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# క్వీన్స్ లాండ్ (ఆస్ట్రేలియా)లో కీలక ఖనిజాల ఉత్పత్తి రంగంలో అవగాహన

(మొదటి పేజీ తరువాయి...)

రోస్ బేట్స్, ఆ రాష్ట్ర అధికారుల బృందంతో నిర్వహించిన కీలక ఖనిజాల ఉత్పత్తి, వ్యాపార విస్తరణ అవకాశాల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంతో పాటు దేశంలో విద్యుత్ వాహనాలు సోలార్ విద్యుత్, బ్యాటరీ స్టోరేజ్ సిస్టమ్ లకు విపరీతమైన డిమాండ్ ఉన్న నేపథ్యంలో ఈ రంగానికి అవసరమైన వనడియం, కోబాల్ట్, ఇండియం, క్రోమియం, టైటానియం వంటి 11 రకాల కీలక ఖనిజాలు ఎంతో అవసరమై ఉన్నాయని, ఇప్పటివరకు ఈ కీలక ఖనిజాలను విదేశాల నుండి దిగుమతి చేసుకుంటున్నామన్నారు. అయితే ఈ ఖనిజాల లభ్యత క్వీన్స్ లాండ్ లో అధికంగా ఉన్నందున వీటి ఉత్పత్తి, విక్రయానికి పరస్పర లబ్ధి చేకూరే వ్యాపార ఒప్పందంపై ప్రాథమికంగా అవగాహనకు వచ్చామన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రం 2029–30 నాటికి 20,000 వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ లక్ష్యాన్ని సాధించడం ద్వారా దేశానికే అదర్శప్రాయంగా నిలవాలని ప్రణాళికలు అమలు జరుపుతోందని, ఈ విషయంలో క్వీన్ లాండ్స్ సహకారం తీసుకునే అవకాశం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం, క్వీన్స్ ల్యాండ్ మధ్య సంయుక్త మైనింగ్ ,మినరల్ వ్యాపారానికి సింగరేణి సంస్థ ఒక నోడల్ ఏజెన్సీగా నియమిస్తున్నామన్నారు. సింగరేణి సంస్థ ఇప్పటికే క్వీన్స్ లాండ్స్ తో రక్షణకు సంబంధించి సిమ్టార్స్ తో, మైనింగ్ ,టెక్నాలజీకి సంబంధించి సి.ఎస్.ఐ. ఆర్.ఓ. తదితర సంస్థలతో ఒప్పందాలు చేసుకొని సేవలు పొందుతుందని, ఇప్పుడు క్వీన్స్ ల్యాండ్ మంత్రి సమక్షంలో కీలక ఖనిజాల వెలికితీత, భారీ ఖనిజ ఉత్పత్తి యంత్రాలు సాంకేతికత, రక్షణ పెంపుదలకు, వెంటిలేషన్ మెరుగుదల, ఎక్కువ లోతులో ఉన్న బొగ్గు నిల్వల తవ్వకానికి సంబంధించి ఆధునిక సాంకేతికత తదితర అంశాలపై పరస్పర అవగాహనతో వ్యాపార ఒప్పందం కోసం ముందుకు పోతుందన్నారు. త్వరలోనే పై అంశాలపై అధ్యయనం, అవగాహన కోసం సింగరేణి నుంచి బృందాన్ని క్వీన్స్ లాండ్ కు పంపుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో క్వీన్స్ ల్యాండ్ ఆర్థిక వాణిజ్య శిక్షణ, ఉపాధి శాఖ మంత్రి రోస్ బేట్స్ మాట్లాడుతూ మైనింగ్ రంగంలో అపారమైన అనుభవం ఉన్న సింగరేణితో ఇప్పటికీ తమతో గల సంబంధాలను మరింత బలోపేతం చేయడానికి ఇక్కడికి రావడం జరిగిందన్నారు. కీలక ఖనిజాలైన కోబాల్ట్, టైటానియం, గ్రాఫైట్, క్రోమియం, టంగ్ స్టన్, యాంటీమోనీ, రీనియం, ఇండియంతో పాటు రేర్ ఎర్త్ మినరల్స్ వంటి కీలక ఖనిజాలను తమతో కలిసి ఉత్పత్తి చేయడానికి ఉమ్మడి భాగస్వామ్యంపై ప్రాథమికంగా అవగాహనకు వచ్చామన్నారు. సౌర విద్యుత్, పవన విద్యుత్ రంగాలలో తమ తరఫున పూర్తిగా సహకరిస్తామన్నారు. తెలంగాణ–క్వీన్స్ లాండ్ రాష్ట్ర తమ మైనింగ్ ,మినరల్ వనరుల సద్వినియోగ వ్యాపారాలకు నోడల్ అధికారులను నియమిస్తామని రోస్ బేట్స్ తెలిపారు. మార్చి నెలలో క్వీన్స్ లాండ్ లో పెద్ద ఎత్తున నిర్వహించే వ్యాపార సదస్సుకు రావాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వానికి ఆహ్వానం పలికారు. ఈ సమావేశానికి సింగరేణి సంస్థ ఛైర్మన్ ,ఎండీ ఎన్.బలరామ్ స్వాగతం పలుకుతూ సింగరేణి వ్యాపార విస్తరణ చర్యలు అవకాశాలు అనే అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఆస్ట్రేలియా మంత్రి రోస్ బేట్స్ తో పాటు క్వీన్స్ లాండ్ ప్రభుత్వ చీఫ్ ఆఫ్ స్టాఫ్ మైఖేల్ నెగెర విచ్, వాణిజ్య పెట్టుబడుల చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జస్టిన్ మెక్ గోవాన్, సౌత్ ఏషియా పెట్టుబడుల సీనియర్ కమిషనర్ అభినవ్ భాటియా, సౌత్ ఏషియా సీనియర్ డైరెక్టర్ మునిష్ కౌశల్, సింగరేణి సంస్థ నుండి డైరెక్టర్ (ఈ అండ్ ఎం) డి.సత్యనారాయణ రావు, డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్.వి.సూర్యనారాయణ, డైరెక్టర్ ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ కె.వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ & జీఎం కో–ఆర్డినేషన్ ఎస్.డి.ఎం.సుభాని, జనరల్ మేనేజర్ సి. పి. మనోహర్, జనరల్ మేనేజర్ మార్కెటింగ్ డి.రవి ప్రసాద్ పాల్గొన్నారు.




## బీసీ గురుకుల పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన భోజనం కరువు

**భద్రాచలం టౌన్, ఫిబ్రవరి 24, ప్రజాజ్యోతి :**



బీసీ గురుకుల పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన భోజనం కరువైందని, ప్రిన్సిపల్ ప్రవర్తన సరిగా లేకపోవడమే సమస్యలకి నిలయంగా మారుతుందని, ప్రిన్సిపల్ వెంటనే సస్పెండ్ చేయాలని, తక్షణమే ఉన్నతాధికారులు , జిల్లా కలెక్టర్ స్పందించి తగు నిర్ణయం తీసుకోవాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం భద్రాచలం డివిజన్ కమిటీ కార్యదర్శి మునిగాలా శివప్రశాంత్ డిమాండ్ చేశారు. బీసీ గురుకులాలన్నీ అయన సందర్శించి మాట్లాడుతూ భద్రాచలం బీసీ గురుకుల పాఠశాలలో గత ఆరు నెలల నుండి విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించకుండా కాలయాపన చేస్తున్నారని అనేక సందర్భాల్లో ఉన్నతాధికారులకు చెప్పిన పట్టించుకోకుండా పోవడం వల్ల పదేపదే అదే సమస్య తలెత్తుతుందని ఆయన అన్నారు. మెనూ పాటించకుండా సమయానికి భోజనం పెట్టకుండా ప్రిన్సిపల్ వ్యవహరిస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఉడికి ఉడకని అన్నం, ముద్దలు ముద్దలుగా ఉడికిన అన్నాన్ని పెడుతూ రుచికరమైన కూరలు చేయకుండా విద్యార్థులకు ఇబ్బందిగా మారిన, ఈ విషయంపై సంబంధిత అధికారులు పట్టించుకోకుండా ఉంటున్నారని ఆయన అన్నారు. పి డి యస్ సు ఆధ్వర్యంలో అనేక సందర్భాల్లో అధికారులకు చెప్పినప్పటికీ కాలయాపన చేస్తున్నారు కానీ, సమస్య మాత్రం పరిష్కారం చేయకపోవడం దారుణమైన విషయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం వర్కర్స్ ఎవరు డ్యూటీలోకి రాకుండా ఉండడం కారణంగా విద్యార్థులకు సకాలంలో భోజనం చేయకుండా ఉన్నారని, వర్కర్లపై ప్రిన్సిపల్ దురుసుగా ప్రవర్తించడం వల్ల డ్యూటీ కి రాలేకపోతున్నామని వర్కర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ఆరు నెలల నుండి వర్కర్స్ కి ప్రిన్సిపాల్ కు మధ్య తరచూ విభేదాలు ఏర్పడిన, ఈ విషయం ఉన్నతాధికారికి తెలిసిన ఏమాత్రం పట్టించుకోకుండా సమస్య పరిష్కారం చేయకుండా విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. మెనూ పాటించట్లేదని హాస్టల్లో శుభ్రత కరువైందని అనేక సమస్యలు ఉన్నప్పటికీ సమస్యలు బయటికి తెలియనియకుండా ప్రిన్సిపల్ మీడియా, విద్యార్థి సంఘ నాయకుల్ని ఎవరిని రానివ్వకుండా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి ప్రిన్సిపల్ ని తక్షణమే సస్పెండ్ చేయాలని ఆయన కోరారు.

## సమ్మయ్య పై దాడి చేసిన ఫారెస్ట్ అధికారులపై అట్రాసిటీ కేసులు నమోదు చేయాలి

### ఏఐయుకెఎస్ జిల్లా కార్యదర్శి కల్లూరి కిషోర్

**ములకలపల్లి, ఫిబ్రవరి 24, ప్రజాజ్యోతి:**



ములుగు జిల్లా వెంకటాపురం మండలం యాకన్నగూడెం గ్రామానికి చెందిన కోమరం సమ్మయ్య పై అత్యంత పాశవికంగా దాడిచేసిన ఫారెస్ట్ అధికారులపై అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా కార్యదర్శి కల్లూరి కిషోర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రం లో ఏర్పటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడా రు. సమ్మయ్య అనే ఆదివాసీ ని చర్ల రేంజ్ ఫారెస్ట్ అధికారులు దాడి చేసి తీవ్రంగా కొట్టటంతో పక్కటెముకలు విరిగిపోయి లేవలేని స్థితిలో ఉన్నాడని అన్నారు. ఆదివాసీలపై అటవిశాఖ అధికారులు అత్యంత పాసివికంగా దాడి చేయటం సరైంది కాదని అన్నారు. తప్పు చేసి ఉంటే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి కానీ చట్టాన్ని చేతిలో తీసుకునే అధికారం వాళ్లకు లేదన్నారు. ప్రభుత్వమే సమ్మయ్యకు వైద్య సదుపాయం కల్పించి, దాడికి కారణమైన అటవీ శాఖ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. దాడిచేసిన అధికారులపై అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

# పిల్లల్లో అభ్యసన సామర్థ్యాలు పెంపుదలే లక్ష్యంగా కృత్రిమ మేధ

### జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్



**బూర్గంపహాడ్,ఫిబ్రవరి 24, ప్రజా జ్యోతి :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కృత్రిమ మేధ ఆధారిత సామర్థ్యాల మెరుగుదల అనే కార్యక్రమం ద్వారా పిల్లలలో అభ్యసన సామర్థ్యాల సాధన సులభతరం అవుతుందని, దీని ద్వారా పిల్లలు అభ్యసనంలో చేసే తప్పులను తెలుసుకోవటం, వాటిని సరిదిద్దటం సులభంగా సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. కృత్రిమ మేధ ఆధారిత అభ్యసన సామర్థ్యాల మెరుగుదల అనే కార్యక్రమాన్ని సోమవారం బూర్గంపాడు మండలంలోని అంజనాపురం, మోరంపల్లి బంజర్, బూర్గంపాడు, నాగినేని ప్రోలు రెడ్డిపాలెం, గాంధీనగర్ పాఠశాలల్లో, భద్రాచలం మండలంలోని ఎంపీపియస్ తాతాగుడి సెంటర్ పాఠశాలల్లో ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయా పాఠశాలల్లో తల్లిదండ్రులతో మాట్లాడుతూ పిల్లలకు ఇంటివద్ద చదువుకునే వాతావరణం కల్పిస్తే పిల్లలు అద్భుత ఫలితాలు సాధిస్తారని, అదేవిధంగా కృత్రిమ మేధ ఆధారిత అభ్యసన సామర్థ్యాల మెరుగుదల అనే కార్యక్రమం పిల్లలు నేర్చుకోవడంలో ఎంతో సహాయకారిగా ఉంటుందని ఈ కార్యక్రమాన్ని మన జిల్లాలో ప్రయోగాత్మకంగా ఆరు పాఠశాలల్లో ప్రారంభించడం జరిగిందని, దీనిని క్రమం తప్పకుండా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు వాడుతూ పిల్లలకు సామర్థ్యాలు పెంపొందించాలని సూచించారు. దీనికై తల్లిదండ్రులు కూడా తమ సహాయ సహకారాలు అందిస్తూ పిల్లల్ని ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. వెంకటేశ్వర చారి, జిల్లా విద్యాశాఖ అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ. నాగరాజశేఖర్, బూర్గంపాడు, భద్రాచలం మండలాల మండల విద్యాశాఖ అధికారులు యదు సింహరాజు, రమ, బూర్గంపాడు తహశీల్దార్ ముజాహిద్, ఎంపీడీవో జమలారెడ్డి ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నేడే వ్యవసాయ కార్యాలయం ఎదుట జరుగు ధర్నాను జయప్రదం చేయండి

### అఖిలభారత రైతు కూలీ సంఘం నాయకులు పిలుపు

**టేకులపల్లి,ఫిబ్రవరి 24,ప్రజాజ్యోతి :**

అకాల వర్షాలకు దెబ్బతిన్న మొక్కజొన్న, మిరప, వరి తదితర పంటలకు సమగ్ర సర్వే నిర్వహించి ఎకరానికి 50వేల రూపాయలు నష్టపరహారం ఇవ్వాలని ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు భూక్యా హర్జ, మండల అధ్యక్షులు ఎట్టి నరసింహారావు డిమాండ్ చేశారు. నేడు టేకులపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయం ముందు జరుగు ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సోమవారం టేకులపల్లి లో జరిగిన ముఖ్య సమావేశంలో వారు మాట్లాడుతూ అకాల వర్షంతో టేకులపల్లి మండలంలోని బేతంపూడి, బద్దు తండా,సామ్య తండా. తుమ్మల చలక,చుక్కల బోడు,మంగళ తండా, కుంటల, మద్దిరాల తండా, మద్దిరాల, మండల కేంద్రంలోని ఓట్టి బోడు ఇంకా తదితర గ్రామాలలో మొక్కజొన్న నేలమట్టం అయ్యాయని వారు అన్నారు. చేతికిందిన మొక్కజొన్న కుప్ప కూలిపోవడంతో వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టిన రైతున్నలు కన్నీరు కారుస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కావున ప్రభుత్వం నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకొని భరోసా కల్పించి, వారికి ప్రభుత్వం ఉందన్న ధైర్యాన్ని ఇవ్వాలని వారు అన్నారు. నేడు టేకులపల్లి వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయం ముందు జరిగే ధర్నాకు పంట నష్టపోయిన రైతుల పూర్తి వివరాలతో రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ (న్యూ డెమోక్రసీ )మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు,( ఐ ఎఫ్ టి యు) రాష్ట్ర నాయకులు డి .ప్రసాద్, అఖిలభారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్ ) మండల నాయకులు బోడ మంగిలాల్ , చింత లాలమ్మ , జయరాం , గుగులోతు లక్ష్మణ్ , సూర్యం , నందా, లాలు, బతావత్ ఫూల్ సింగ్ , వీసం నాగేందర్ , చింత శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతీ దరఖాస్తుకు జవాబుదారిగా ఉండాలి

### ప్రజావాణిలో అదనపు కలెక్టర్

**భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 24, ప్రజాజ్యోతి :**



ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన సంబంధిత అధికారులను ఆదేశించారు.....సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ సందర్భంగా దరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలను అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని శాఖల వారీగా అధికారులను ఆదేశించారు.

**గ్రీవెన్స్ లో కొన్ని ఫిర్యాదులు**

చర్ల మండలం వీరాపురం గ్రామానికి చెందిన కర్ల నాగేశ్వరరావు s/o బతకయ్య వీరాపురం గ్రామంలో సర్వే నంబర్. 22/2 లో 49-50 సెంట్ల భూమిని సరిహద్దులు తెలుసుకొనుటకు ఇప్పటికే చర్ల తహసిల్దార్ కార్యాలయంలోదరఖాస్తు చేసి వున్నానని కావున వీరాపురం గ్రామంలో నాకు సంబంధించిన భూమిలో సర్వే నిర్వహించి సరిహద్దులు చూపించవలసిందిగా చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం చర్ల తహసిల్దార్ కు ఎండార్స్ చేశారు.

అన్నపురెడ్డి పల్లి మండలం పెంట్లం గ్రామానికి చెందిన బొమ్మ కంటి కుమారి w/o నరసింహ గత 25 సంవత్సరాలుగా పూరి ఇంటిలో నివసించుచున్నామని తాజాగా జరిగిన ఇందిరమ్మ ఇండ్ల సర్వే లిస్టులో నా పేరు నమోదు కాలేదని నాది తాటాకు ఇల్లు కానీ సర్వే చేసేవారు ఇంటి ఫోటో తీయకుండా సిమెంట్ కాంక్రీట్ స్లాబ్ అని తప్పుగా నమోదు చేసినారని ఇందిరమ్మ ఇళ్ల లిస్టు అర్హుల జాబితాలో ప్రాధాన్యత కల్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం గృహ నిర్మాణ శాఖ కు ఎండార్స్ చేశారు.

. బూర్గంపాడు మండలం మొరంపల్లి బంజర గ్రామానికి వెంకటేశ్వర్లు s/o వీరయ్య 2008 డీఎస్సీ పరీక్షలు రాసి ఉతీర్ణత సాధించానని కానీ ఇప్పటి వరకు నాకు ఎలాంటి ఉద్యోగ అవకాశాలు లేవని నాకు SGT కాంట్రాక్టు టీచర్ పోస్ట్ ఇప్పించగలరని మా కుటుంబాన్ని ఆదుకోగలరని చేసిన దరఖాస్తులను పరిశీలించి తగు చర్యల నిమిత్తం జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారికి అండర్స్ చేశారు.

కొత్తగూడెం హనుమాన్ బస్తీకి చెందిన పాక వెంకటేశ్వర్లు s/o మల్లయ్య మా అమ్మ అయినా పాక కనకమ్మ గారు అనారోగ్యం కారణంగా గత కొంతకాలం మంచానికే పరిమితమై కొంత కాలం క్రితం మా స్వగృహం లో నే మరణించారని గతంలో మా తల్లి మరణ ధ్రువీకరణ పత్రము తీసుకోలేదని నేను నిరక్షరాసుడైన కారణంగా మరణ ధ్రువీకరణ పత్రం ఎలా పొందాలో తెలియక తీసుకోలేదని మా అమ్మ బ్యాంకు ఖాతా నందు ప్రస్తుతం 75 వేల రూపాయల నగదు ఉన్నట్లు బ్యాంకు అధికారులు మాకు తెలియపరచారని అట్టి నగదును వారసుడైన నాకు చెందాలంటే మా అమ్మగారి మరణ ధ్రువీకరణ పత్రం సమర్పించాలని బ్యాంకు అధికారులు తెలిపారని ధ్రువీకరణ కోసం మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకోవడం జరిగిందని, సుమారు మూడు నెలలు గడిచిన ఇప్పటివరకు ధృవీకరణ పత్రం జారీ కాలేదని కావున మా తల్లి మరణ ధ్రువీకరణ పత్రం ఇప్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం కొత్తగూడెం ఆర్డీవోకు ఎండార్స్ చేశారు.

టేకులపల్లి మండలం పెట్రామ్ చెలక గ్రామానికి చెందిన ఈసం కార్తీక్ s/o భద్రయ్య మా ఊర్లో గ్రంథాలయ భవనం నిర్మించడానికి మా ఊరి పెద్దలు మా ఇంటి స్థలం అడిగారని అందుకు మేము గ్రంథాలయంలో ఏదైనా పని ఇప్పించగలరని ఆ పెద్దలను కోరామని దానికి వాళ్లు అంగీకరించారని కానీ ఆ భవనం కట్టి రెండు సంవత్సరాలు దాటుతున్న కనీసం దాన్ని పట్టించుకోని నాధుడే లేరని మా ఊరి గ్రంథాలయాన్ని ప్రారంభించాలని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం గ్రంథాలయ ఛైర్మెన్ కు ఎండార్స్ చేశారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కులగణనలో మున్నూరు కాపులకు తీవ్ర అన్యాయం

### తెలంగాణ మున్నూరు కాపు పటేల్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్

**పాల్వంచ,ఫిబ్రవరి 24 ప్రజా జ్యోతి :**



2024వ సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించినటువంటి కులగణనలో మున్నూరు కాపులకు తీవ్ర అన్యాయం జరిగిందని, ఈ సర్వేను తిరిగి మళ్లీ రీ సర్వే చేయాలని తెలంగాణ మున్నూరు కాపు పటేల్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టరేట్లో జరిగిన గ్రీవెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ కు వినతి పత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీలలో అత్యధిక జనాభా కలిగిన కులం మున్నూరు కాపులదని గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం 2014 వ సంవత్సరంలో నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపుల జనాభా సంఖ్య 28 లక్షలు అని తేల్చగా ఇప్పుడు 2024 వ సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణనలో 13 లక్షల మంది మాత్రమే మున్నూరు కాపులు ఉన్నట్లుగా ఎలా చెప్తున్నారని , ఈ పది సంవత్సరాల కాలంలో మున్నూరు కాపు జనాభా పెరగకపోగా 15 లక్షల మంది మున్నూరు కాపులు ఏమైపోయారో ఆ లెక్కలు చెప్పాలని కాంపెల్లి కనకేష్ పటేల్ డిమాండ్ చేశారు. ఇప్పుడు కులగణన చేసినటువంటి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించి కావాలనే తెలంగాణ రాష్ట్రంలో బలమైన సామాజిక వర్గమైనటువంటి మున్నూరు కాపుల జనాభాను తగ్గించి చూపించారని, ఈ యొక్క అధికారుల నిర్లక్ష్యం వలన తెలంగాణ రాష్ట్రంలో 2014 వ సంవత్సరంలో బీసీ జనాభా 51 శాతం ఉండగా ప్రస్తుతం 46 శాతం మాత్రమే ఉన్నట్లుగా తగ్గించి చూపించారని ఇదంతా చూస్తుంటే కావాలనే బీసీల పట్ల నిర్లక్ష్యంగా, బోగస్ సర్వే చేసినట్లు తెలుస్తుందని తక్షణమే ప్రభుత్వం స్పందించి ఇప్పుడు నిర్వహించినటువంటి కులగణన సర్వేను రద్దుచేసి తెలంగాణ రాష్ట్రంలో తిరిగి పారదర్శకంగా కులగణన సర్వేను చేయాలని,అదే విధంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలలో చెప్పినట్లుగా బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ కల్పించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఈ ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘ నాయకులు చింతా నాగరాజు, సాదం రామకృష్ణ,తోట మల్లేశ్వర రావు, మద్దుల వీర మోహన్ రావు, బాలినేని నాగేశ్వరరావు,వీసంశెట్టి విశ్వేశ్వర రావు,గంధం నరసింహారావు,బాలినేని సత్తిబాబు, సమ్మెట వెంకట అప్పారావు, మేడిశెట్టి సాంబ శివరావు,అడపా శ్రీనివాసరావు,కొత్తచెరువు హర్షవర్ధన్, బాదర్ల జోషి, రాంశెట్టి లక్ష్మణ్, గంధం సతీష్,పాటి భద్రం, జ్యోతుల రమేష్ , ప్రభాకర్, దేశెట్టి కృష్ణ, బండారి సుధాకర్, పూజాల ప్రసాద్, తోట లోహిత్ సాయి, మద్దిరాల అశోక్, వేమా రాంబాబు, లక్ష్మీనారాయణ, బాలినేని లచ్చు, పుప్పాల సత్యం తదితరులు పాల్గొన్నారు.

# ఒంటరి మహిళ కీ వితరణ

**పాల్వంచ, ఫిబ్రవరి 24 ప్రజా జ్యోతి :**

పునుకుల సూర్య తండా కు చెందిన మాలోత్ మంగ్లీ అనే ఒంటరి మహిళ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. కూలీపనికి వెళ్తూ జీవనం సాగిస్తుంది . గత మూడు నెలల నుండి అనారోగ్యం కారణంగా కూలీపనికి కూడా వెళ్లడం లేదు . హాస్పిటల్ ఖర్చుల నిమిత్తము మంగ్లీకి జనహితా ఫౌండేషన్ వారు 6000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు . ఈ కార్యక్రమంలో జనహితా ఫౌండేషన్ సభ్యులు శ్రీలక్ష్మి ,రేణుక, సుధాకర్, నరేష్ పాల్గొన్నారు.



# శివరాత్రికి ముస్తాబైన మోతెగడ్డ

**భద్రాచలం /బూర్గంపహాడ్,ఫిబ్రవరి 24 ప్రజాజ్యోతి :**

బూర్గంపాడు మండలంలోని మోతే పట్టినగర్ గ్రామంలో పవిత్ర గోదావరి నదితీరాన మోతెగడ్డ శ్రీ భద్రకాళి సమేత వీరభద్రుని ఆలయం మహాశివ రాత్రి వేడుకలకు సిద్ధమైంది. ఈనెల 26న మహాశివ రాత్రి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలతో పాటు భద్రకాళీ సమేత వీరభద్రస్వామి వారి తిరుక ల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. మోతె గడ్డ శివాలయంగా పేరున్న ఈ ఆలయాన్ని కాకతీ యుల కాలంలో శివభక్తులైన కాకతీయ ప్రభువులు సుమారు 800 ఏళ్ల క్రితమే నిర్మించినట్లు పురా ణాలు చెబుతున్నాయి.వీరభద్రుడు గోదావరి నది మధ్యలో వెలిసినట్లుగా పలు రకాల కథలు ప్రచా రంలో ఉన్నాయి.శివుని మామ దక్షుడు యజ్ఞాన్ని ప్రారంభించి ఆ యజ్ఞానికి ప్రమాదగణాల్లో ప్రథము డైన శివుడిని ఆహ్వానించకుండా నిరీశ్వర యజ్ఞాన్ని నిర్వహించడం వల్ల యజ్ఞానికి పిలవకపోయినా దక్షుని కుమార్తె పార్వతి వెళ్లి శివుడిని ఆహ్వానించక పోవడంపై తండ్రిని నిలదీసిందని, మహామ హులు,మహర్షులు, విష్ణు,బ్రహ్మ యజ్ఞవాటికలో ఆసీనులై ఉన్న సమయంలో శివునిపై ఉన్న అక్క సుతో దక్షుడు పార్వతిని నానా విధాలుగా అవమాన కరంగా మాట్లాడి యజ్ఞవాటికి నుంచి వెళ్లిపొమ్మం టారు.మహాశ్రివుడిని అవమానించినందుకు బాధప డిన పార్వతి కాలిబొటన వేలితో బలంగా భూమిని తాకి అగ్నిని రగుల్కొలిపి అందులో ఆహుతవు తుంది.ఈ విషయం తెలుసుకున్న శివుడు పార్వతి బస్మంగా మారినందుకు ఉగ్రుడై తన జటాజూటం నుంచి ఒక జంటను లాగి భూమిపై విసరగా దాని నుంచి వీరభద్రుడు ఉద్భవించే శివుని ఆజ్ఞ ప్రకారం దక్షవాటికను సందర్శించి రక్షుడితో సహా అందరినీ సంహరిస్తారు. అనంతరం కోపంతో గంగా స్వరూ పమైన పవిత్ర గోదావరి' నదికి సేదతీరేందుకు వచ్చి నదీమాద్యమంలో ఉన్న గుట్టపై వీరభద్రునిగా వెలిసి నట్లు పురాణాలు చెబుతున్నాయి.భద్రాద్రి పరిసర ప్రాంతాల్లో అపుడు వీరభద్రుని రూపంలో వెలిసి ఉండగా జగారాలకు అయిన పార్వతీమాత భద్రకా



ళిగా ఈ ప్రాంత గిరిజనులకు ఆడబిడ్డగా జన్మిం చింది. మోతగడ్డపై వెలసిన వీరభద్రస్వామిని ఆరా ధించేదని పెద్దలు చెబుతుంటారు.ఒక్కడుగా ఈ ప్రాంతంలో సంచరిస్తున్న వీరభద్రస్వామివారిని భద్రకాళిగా ఉన్న పార్వతి వరించి మహాశివరాత్రి పర్వదినాన వివాహం చేసుకుంది. నాటి నుంచి స్వామివారి వివాహన్ని శివరాత్రి పర్వదినం రోజు తెల్లవారుజామున నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.ఈ వివాహాన్ని పూర్తిగా గిరిజన సాంప్రదా యంలోనే నిర్వహిస్తారు. ఈ వివాహాన్ని తిలకించేం దుకు తెలుగు రాష్ట్రాలు భక్తులతో పాటు చత్తీష్ ఘడ్, ఒడిస్సా, మధ్యప్రదేశ్,మహారాష్ట్ర నుంచి భారీగా భక్తులు తరలివస్తారు. ఆలయానికి మోతె పుష్కర ఘాట్ వరకు భక్తులు వాహనాల్లో చేరుకో వచ్చు. ఇక్కడి నుంచి గోదావరి నదిలో పడవపై ప్రయా ణించి లేదా గోదావరిలో నీటిని బట్టి నడిచి గోదావరి నది మధ్య తీరంలో ఉన్న శ్రీ భద్రకాళీ సమేత వీరభ ద్రస్వామి ఆలయానికి చేరుకోవచ్చు.

### మోతే ఆలయంలో మహాశివరాత్రి మహోత్సవాలు

గోదావరి నదీతీరాన కొలువైన వీరభద్రుని ఆల యంలో మహాశివరాత్రి మహోత్సవాలు బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. తొలిరోజు మాఘ బహుళ ద్వాదశిని పురస్కరించుకుని మంగళవారం సాయంత్రం 4 గంటలకు చింతలగూడెం నుంచి శ్రీవీరభద్రస్వామి వారిని గుట్టకు చేర్చి స్వామివారికి అభిషేకం, మంగళహారతి,మంత్రపుష్పం, నివేదన, తీర్థప్రసాద వినియోగం నిర్వహిస్తారు. 26న మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా స్వామి వారికి తెల్లవారుజామున 4 గంటలకు సుప్రభాతం,5 గం టలకు మహన్యాసపూర్వక అలంకరణ, విశేషఆ ద్యన, ఉదయం 7గంటల నుంచి భక్తులకు సర్వద ర్శనం, రాత్రి 12 గంటలకు లింగోద్భవ కాలంలో స్వామివారికి మహారుద్రాభిషేకం,మహాబిల్వార్చన, రాత్రి 10.30 నుంచి తెల్లవారుజామున 4 గంటల వరకు భద్రకాళి సమేత శ్రీవీరభద్రస్వామి వార్ల తిరు కల్యాణ మహోత్సవాన్ని కళ్యాణమండపంలో అంగ రంగ వైభవంగా నిర్వహిస్తారు.27వ ఉదయం 7 గంటల నుంచి అబిషేకాలు, పూజలు, మహానివే దన, సాయంత్రం 5గంటల నుంచి స్వామివారిని తీసుకుని వెళ్లడం, మోతె గ్రామంలో ఊరేగింపు నిర్వ హిస్తారు. 28న మోతే నుంచి స్వామివారిని గుట్టకు తీసుకువచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి ఊరేగిం పుగా చింతలగూడెం గ్రామానికి తీసుకువెళతారు. 28న చింతలగూడెంలో స్వామివారి ఊరేగింపు అనంతరం గుట్టకు తీసుకువచ్చును.ప్రత్యేక పూజల అనంతరం సీతంపేటకు ఊరేగింపుగా తీసుకువెళ తారు. 29వ ఉదయం 6గంటలకు సీతంపేట నుం చి స్వామివారు గుట్టకు చేరడం,అనంతరం అభిషే కాలు,పూజలు,నాగవెల్లి కార్యక్రమాలు నిర్వహించి నివేదన అనంతరం స్వామివారిని చింతలగూడెం లో పూజారి ఇంటి వద్ద ప్రత్యేక మందిరానికి చేర్చ డంతో శివరాత్రి మహోత్సవాలు ముగుస్తాయి.

### ఆలయంలో జాతరకు ఏర్పాట్లు పూర్తి

మోతేగడ్డ వీరభద్రుని ఆలయానికి మహాశివరాత్రి సందర్భంగా జరిగి జాతర మహోత్సవాలకు వచ్చే భక్తుల కోసం ఆలయ కార్యనిర్వహణాధికారి గుజ్జు సందర్శన్, గ్రామపంచాయతీ పాలకవర్గం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. పావన గోదావరి నది తీరంలో ఆలయం కొలువై ఉండటంతో గోదావరిలో ఆవతలి ఒడ్డున ఉన్న ఆలయంలోని వీరభద్రుడిని దర్శించు కునేందుకు భక్తులు బూర్గంపాడు మండలం నుంచే కాకుండా సమీప మండలాలు, గ్రామాల నుంచి భ క్తులు పెద్దసంఖ్యలో తరలిరానున్నారు. గోదావరి వద్ద పడవలను సైతం ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టారు. పోలీసులు , రెవెన్యూ, దేవాదా య శాఖ అధికారులు ఏర్పాట్లను సైతం పర్యవేక్షించారు.

## లలత కామేశ్వర స్వామి వారి శివాలయం లో మహా శివరాత్రి పర్వదినం ఆహ్వానం




**పాల్వంచ, ఫిబ్రవరి 24ప్రజా జ్యోతి :**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణం బొల్లోరిగూడెం లో వేంచేసిన శ్రీ లలత కామేశ్వర స్వామి వారి శివాలయం లో 26వ తేదీ మహా శివరాత్రి పర్వదినం, 27వ తేదీ న మహా అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం నకు హాజరు కావాల్సినదిగా కొత్తగూడెం నియోజకవర్గం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ను ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం కొత్తగూడెం లో, ఖమ్మం ఉమ్మడి జిల్లా డీ.సీ.యమ్.యస్ చైర్మన్, మార్కఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాస రావు ను పాత పాల్వంచ ఆయన నివాసంలో, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కోనేరు సత్యనారాయణ (చిన్ని) ని కొత్తగూడెం ఆయన నివాసంలో కలిసి ఆహ్వాన పత్రిక ను ఆలయ ధర్మకర్త శివలెంక అశ్విని కుమార్ కమిటి సభ్యులు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో శనగ రామచందర్ రావు, సమ్మిడి జనార్ధన్ రెడ్డి, ముడిక శ్రీనివాసరావు, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీతో విద్యార్థులకు బోధన

### కలెక్టర్ జితేష్ వి పాటిల్

**భద్రాచలం, ఫిబ్రవరి 24 ప్రజాజ్యోతి :**

ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీతో విద్యార్థులకు బోధన చేపట్టేందుకు ఈ కార్యక్ర మాన్ని ప్రారంభించడం జరిగిందని కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. సోమ వారం పట్టణంలోని తాతగుడి సెంటర్ లో మండల ప్రాథమిక పాఠశాలలో ఆయన ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమన్వయంతో విద్యాబోధన జరగాలని, మారుతున్న పరి స్థితులకు అనుగుణంగా కంప్యూటర్ విద్య కూడా అంతే అవసరమని, స్కూల్ నుంచి ఇంటికి వచ్చినప్పుడు ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల పర్యవేక్షణలో ఇంటి వద్ద కూడా చదివేలా బాధ్యతను తల్లితండ్రులు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్ర మంలో డీఈవో వెంకటేశ్వరచారి, తహశీల్దార్ శ్రీనివాస్, ఎంఈవో తోటమళ్ల రమ, పాఠశాల హెచ్ఎం, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## సీసీ సైడ్ డ్రైన్ నిర్మాణ పనులను ప్రారంభించిన కోరం సురేందర్



**టేకులపల్లి, ఫిబ్రవరి24, ప్రజాజ్యోతి :**

టేకులపల్లి మండలం తడికలపూడి పంచాయతీ లక్ష్మీపురం గ్రామం నందు సైడ్ డ్రైన్ నిర్మాణ పనులను జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ ప్రారంభించారు. మండలంలో నీ పలు శుభకార్యాలకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకర్, మంగీలాల్, శ్రీను, నరేం దర్, బుచ్చి రాములు, సత్యం, సర్దార్ తదితరులు పాల్గొన్నారు.

## జాతర మహోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి కోరంలక్ష్మి



**టేకులపల్లి,ఫిబ్రవరి 24,ప్రజాజ్యోతి :**

మండలంలోని కోయగూడెం పంచాయతీ ఇప్పలతండా గ్రామం నందు సోమవారం శ్రీ లింగ బసవేశ్వర స్వామి వారి జాతర మహోత్సవాల్లో ఎమ్మెల్యే సతీమణి కోరం లక్ష్మి, జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేం దర్-ఉమా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి మంగమ్మ (పద్మ ), ఆలయ కమిటీ రంగీలాల్, సైదులు, రవి, శ్రీను, భాస్కర్, నరేష్, సంపత్, రామ్, వెంగళరావు గ్రామస్థులు తదిత రులు పాల్గొన్నారు.

## వాహన తనిఖీలలో గంజాయి పట్టివేత



**పాల్వంచ,ఫిబ్రవరి 24, ప్రజా జ్యోతి :**

ఆంధ్ర ఒడిస్సా బోర్డర్ నుండి హైదరాబాదుకు భద్రాచలం, పాల్వంచ మీదు గా ఎండు గంజాయి తరలిస్తున్నారన్న సమాచారం మేరకు ఖమ్మం ఎన్ఫో ర్స్మెంట్ టీం సీఐ సుంకరి రమేష్, సిబ్బంది పాల్వంచలోని నవభారత్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా హోండా డ్రీమ్ యుగ బైక్ ఎపి 20 ఎపి 4968 మీద ఐదు కేజీల ఎండు గంజాయిని మర్రి సాయి తేజ,కట్ల వివేక్ రెడ్డి తరలిస్తూ పట్టుబడినారు. ఈ గంజాయి అవుబ్ నుండి హైదరాబాద్ కు తర లిస్తున్నారనే సమాచారాలు పట్టుకోవడం జరిగింది. పట్టుబడిన గం జాయి విలువ రెండు లక్షలు ఉంటుందని సీఐ సుంకర రమేష్ తెలిపారు. గంజా యిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సీఐ సుంకర రమేష్, హెడ్ కాని స్టేబుల్ కరీం, కానిస్టేబుల్స్ సుధీర్, వెంకటేష్, విజయ్, హనుమంతరావు, ఉపేందర్ లను డైరెక్టర్ ఆఫ్ ఎన్ఫోర్స్మెంట్, వీబీ కమలసన్ రెడ్డి ఐపీస్, ఉమ్మ డి ఖమ్మం జిల్లా డిప్యూటీ కమిషనర్ జనార్దన్ రెడ్డి, అసిస్టెంట్ ఎక్సైజ్ కమిష నర్ గణేష్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ తిరుపతి లు అభినందించారు.

## హత్యాయత్నం కేసులో ఆరునెలల జైలుశిక్ష

*భద్రాచలం, ఫిబ్రవరి 24 ప్రజాజ్యోతి :*

హత్యాయత్నం కేసులో నిందుతుడికి జైలుశిక్ష విధిస్తూ భద్రాచలం ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శివనాయక్ సోమవారం తీర్పునిచ్చారు. వివరాలిలా ఉన్నాయి. పట్టణంలోని ఎస్ఆర్ కాలనీకి చెందిన బుయ్యని వినోద్ భద్రాచలం పోలీసు స్టేషన్ లో తనపై హత్యాయత్నం చేసినట్లు దుమ్ముగూడెం మండలం రేగుబల్లికి చెందిన జెట్టి చరణ్ పై ఫిర్యాదు చేశారు. భద్రాచలం పోలీసులు క్రైంనెంబర్ 125/2023గా కేసునమోదు చేశారు. ఈ కేసులో చార్జిషీటు కోర్టులో పోలీసులు వేయగా విచారణ అనంతరం న్యాయమూర్తి శివనాయక్ తీర్పును సోమవారం వెలువరించారు. జెట్టి చరణ్ హత్యాయత్నం చేసినట్లు రుజువు కావడంతో ఆరునెలల జైలుశిక్ష, రూ.1000 జరిమానా విధిస్తూ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ తీర్పునిచ్చారు. ఈ కేసును ఎస్సై మధుప్రసాద్ ఎఫ్ఐఆర్ నమోదు చేయగా ప్రాసిక్యూషన్ తరపున ఏపీపీ శ్రీనివాస్ కోర్టు డ్యూటీ ఆఫీసర్ నర్సింహారావులు ఉన్నారు.

## ఐఐటీ పూర్తిచేసి ఉన్నతంగా ఎదగాలి

### విద్యార్థికి పీవో అభినందన, ఆర్థికసాయం అందజేత



*భద్రాచలం, ఫిబ్రవరి 24 ప్రజాజ్యోతి :*

ఐఐటీలో సీటు రాగానే అంతటితో చదువు అయిపోలేదని, మంచివారితో స్నేహం చేస్తూ అనుకున్న లక్ష్యాన్ని సాధించి ఉన్నతంగా ఎదగాలని ఐటీడీఏ పీవో రాహుల్ అన్నారు. సోమవారం తన చాంబర్ లో కూసుమంచి మండలం గోరీలపాడు తండాకు చెందిన తేజావత్ సింధు భద్రాచలం గురుకులంలో ఎంపీసీ వరకు చదివి ఐఐటీలో 236 ర్యాంకు సాధించి తిరుపతిలో బీటెక్ చేసేందుకు సీటు సంపాదించిందన్నారు. తల్లిదండ్రుల సమక్షంలో సింధుకు రూ. 50 వేల ప్రోత్సాహక నగదు చెక్కు అందించి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్ , బాలిక తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యకు ముత్తంగి అలంకరణ

*భద్రాచలం, ఫిబ్రవరి 24 ప్రజాజ్యోతి :*



భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో సోమవారం అంతరాలయంలోని మూలవరులకు హైదరాబాద్ కు చెందిన భక్తులు రూ.30 లక్షలతో తయారుచేయించి సమర్పించిన ముత్యాలు పొదిగిన ప్రత్యేక గొడుగులను అర్చకులు స్వామివారికి ధరింప చేశారు. తెల్లవారుజామున స్వామివారికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి బేడా మండపంలో నిత్యకల్యాణాన్ని జరిపారు.

## అక్రమంగా జమాల్ చెట్లు నరికివేత

### ముగ్గురుపై కేసు నమోదు చేసిన పోలీసులు

*టేకులపల్లి, ఫిబ్రవరి 24,ప్రజాజ్యోతి :*

మండలంలోని సంపత్ నగర్ గ్రామంలో అక్రమంగా జమాయిల్ చెట్లు నరికారని తోట యజమాని మద్దిపాటి వెంకటేశ్వర్లు బోడు పోలీస్ స్టేషన్లో సోమవారం ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు బోడు ఎస్సై తెలిపారు. బోడు ఎస్సై పి.శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం తాడేపల్లి గూడెం పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మద్దిపాటి వెంకటేశ్వర్లు అనే వ్యక్తికి టేకులపల్లి మండలంలోని సంపత్ నగర్ గ్రామంలో అతనికి చెందిన 20 ఎకరాల భూమిలో జమాల్ తోట ఉండగా అందులోని ఒక ఎకరం జమాల్ తోటను ఏలూరు కోటేశ్వరరావు, కోరం చిట్టిబాబు, కాంట్రాక్టర్ శంకర్ లు అక్రమంగా జమాల్ తోట నరికారని బోడు పోలీసు స్టేషన్లో బాధితుడు ఫిర్యాదు చేయగా ఆ ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు బోడు ఎస్సై తెలిపారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో నర్సిరెడ్డిని గెలిపించండి

*ఇల్లందు, ఫిబ్రవరి 24, ప్రజాజ్యోతి:*



ఈ నెల 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో వరంగల్–ఖమ్మం–నల్లగొండ ఉపాధ్యాయ నియోజకవర్గంలో టిఎస్ యుటిఎఫ్, టిపిటిఎఫ్, ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాల ఉమ్మడి అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డిని అత్యధిక మొదటి ప్రాధాన్యత ఓట్లతో గెలిపించి ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని కాపాడాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి కోరారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అవినీతిపరులు, అవకాశవాదులకు ఈ నియోజకవర్గంలో స్థానం లేదని నిరూపించాలన్నారు. నర్సిరెడ్డి గెలిస్తేనే ఓటర్ గెలిచినట్లని, ఇంకెవరు గెలిచినా వారు వెంటనే అధికార పార్టీలో చేరిపోయే అవకాశవాదులేనని, అందువల్ల ఓటర్ ఓడిపోతారన్నారు. నర్సిరెడ్డి మాత్రమే గత ఆరేళ్ళుగా నిజమైన ఉపాధ్యాయ ప్రతినిధిగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. నిత్యం నియోజకవర్గంలో పర్యటిస్తూ విద్యారంగం, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేశారని, నర్సిరెడ్డి చొరవతోనే టెట్ వివాదం పరిష్కారమైందని, పండితులు, పిఈటిలు సహా వేలాది మంది ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు వచ్చాయని తెలిపారు. తనకు మంజూరైన నియోజకవర్గ అభివృద్ధి నిధులను 100 శాతం పాఠశాలలు, కళాశాలల అభివృద్ధికి కేటాయించారని, ముఖ్యమంత్రి సహాయనిధి నుండి పేదలకు వైద్య సహాయం కోసం రూ. 4.50కోట్లు మంజూరు చేయించారన్నారు. గత ప్రభుత్వ నియంతృత్వానికి వ్యతిరేకంగా యు యస్పీసి ఆధ్వర్యంలో ఉధృతంగా పోరాడామని, అనేక నిర్బంధాలను ఎదుర్కొన్నామని, అయినా ఉపాధ్యాయుల పక్షాన నిలబడ్డామన్నారు. ప్రస్తుత ప్రభుత్వం సమస్యలను పరిష్కరిస్తుందనే నమ్మకం ఉందని లేకపోతే పోరాడటానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. నెల మొదటి తేదీన వేతనాలు ఇస్తామన్న హామీ మోడల్ స్కూల్స్, గురుకులాలు, కెజిబివిల్లో అమలు జరగడం లేదన్నారు. రెండేళ్ళుగా ఉపాధ్యాయుల సప్లిమెంటరీ బిల్లులు, సెలవు జీతాలు, మెడికల్ రీయింబర్స్ మెంట్, జిపిఎఫ్, జిఎల్ఐ తదితర బకాయిలు ట్రెజరీలో ఆమోదం పొందినప్పటికీ ఇకుబేర్ లో పెండింగ్ లో ఉన్నాయని, రిటైరైన ఉద్యోగుల గ్రాట్యుటీ, కమ్యుటేషన్ తదతర రిటైర్మెంట్ బెనిఫిట్స్ సంవత్సర కాలంగా విడుదల కాక పోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో పేర్కొన్న హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సర్వీసు నిబంధనలు రూపొందించి డిఈఓ, డిప్యూటీ ఇఒ, ఎంఈఒ, డైట్, బిఈడి కళాశాల అధ్యాపకుల పదోన్నతులు చేపట్టాలని, గురుకులాల పనివేళలను విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అనుకూలంగా శాస్త్రీయంగా నిర్ణయించాలని, కెజిబివి ఉద్యోగులకు పేస్కేలు ఇవ్వాలని, కేర్ టేకర్లను నియమించాలని, 010 పద్దు కింద వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి రాజు, టిపిటిఎఫ్ రాష్ట్ర నాయకులు సామినేని పూర్ణచందర్ రావు, టిపిటిఎఫ్ పూర్వ జిల్లా అధ్యక్షులు పిల్లి శ్రీనివాస్, టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు వి వరలక్ష్మి, రాష్ట్ర కమిటీ సభ్యులు బి. కిషోర్ సింగ్, టిపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి భాగ్యారావు, మైనార్టీ గురుకులము రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహేష్ కుమార్, గురుకుల ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల రాష్ట్ర అధ్యక్షులు సురేందర్, రాష్ట్ర కోశాధికారి రవికుమార్. టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పి జయరాజు, డి. తావుర్య, మండల అధ్యక్షులు ఏ. రాంబాబు, ఈ. కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## గుమ్మడి నర్సయ్యపై అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలి

*ఇల్లందు, ఫిబ్రవరి 24, ప్రజాజ్యోతి:*



ఆదర్శ నాయకుడు గుమ్మడి నరసయ్యపై కాంగ్రెస్ నాయకులు చేస్తున్న అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలని సిపిఐ యంఎల్ జిల్లా సహాయ కార్యదర్శి నాయిని రాజు, పట్టణ కార్యదర్శి షేక్ యాకుబ్ షావలిలు సూచించారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఇల్లందు నియోజకవర్గ అభివృద్ధికి, తన జీవితాన్నంత ధారపోసిన మచ్చలేని ఆదర్శ నాయకుడు గుమ్మడి నరసయ్య అన్నారు. గుమ్మడి నరసయ్య ఎమ్మెల్యేగా కొనసాగిన కాలంలో అన్ని గ్రామాలకు రహదారుల సౌకర్యం కల్పించారని, అన్ని గ్రామాలలో స్కూల్స్ నిర్మాణం చేశారని, చెరువులు, కుంటలు పోయించారని గ్రామాలకు విద్యుదీకరణ చేయించారని పేర్కొన్నారు. అదేవిదంగా వ్యవసాయరంగం అభివృద్ధికి ఎనలేని కృషి చేశారన్నారు. వేలాది ఎకరాల పోడు భూములు గుమ్మడి నరసయ్య అండతోనే సాధించుకున్నారని గుర్తు చేశారు. ఇల్లందులో పడడానికి బొగ్గు బావులు మూతపడడానికి కార్మికులు తగ్గిపోవడానికి పీవీ నరసింహారావు తీసుకొచ్చిన నూతన ఆర్థిక పారిశ్రామిక విధానాలే కారణమని తెలిపారు. రైల్వే స్టేషన్ అభివృద్ధి కోసం అఖిలపక్షాన్ని తీసుకొని ఢిల్లీ వరకు గుమ్మడి నరసయ్య తీసుకెళ్లారని పేర్కొన్నారు. ఇల్లందులో గవర్నమెంట్ హాస్పిటల్, డిగ్రీ కళాశాల, సబ్ స్టేషన్, గుమ్మడి నరసయ్య హయాంలోనే వచ్చాయన్నారు. 1994, 99 మధ్యలో ముఖ్యమంత్రి ఎన్టీఆర్, చంద్రబాబులను గుమ్మడి నరసయ్య మాజీ ఎమ్మెల్యే గానే ఉండి కలిశారని, 2009, 14 మధ్య కాలంలో వైఎస్ఆర్, కిరణ్ కుమార్ రెడ్డిలను కూడా మాజీ ఎమ్మెల్యే గానే ఉండి కలిశారని గుర్తు చేశారు. నియోజకవర్గానికి సీతారామ ప్రాజెక్టు నీరు తప్ప వేరే ప్రత్యామ్నాయం లేనందున ఇంతగా ప్రయత్నం చేస్తున్నప్పటికి, అభివృద్ధి కోసం పాటుపడుతున్నానని చెప్పుకునే ఎమ్మెల్యే కోరం కనకయ్య కనీస ప్రయత్నం చేయడం లేదని ఆరోపించారు. ఇల్లందు నియోజకవర్గాన్ని మూడు ముక్కలు చేసి మూడు జిల్లాల్లో కలుపుతుంటే ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న కాంగ్రెస్ పట్టించుకోలేదని, గతంలో డిలిమిటేషన్ పేరుతో ఎక్కడో దూరంగా ఉన్న కామేపల్లి మండలాన్ని ఇల్లందులో కలిపి పక్కనే ఉన్న కారేపల్లి మండలాన్ని వైరాలో కలిపారని, గుండాల మండలాన్ని పినపాకలో కలిపారని, కుట్రలు, కుతంత్రాలతో గుమ్మడి నరసయ్యను ఓడించుటకు ప్రయత్నాలు చేశారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు బుర్ర వెంకన్న, ఎదలపల్లి సావిత్రి, పార్టీ డివిజన్ నాయకులు అజ్మీర బిచ్చ, పట్టణ నాయకులు మల్లెల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఆటో, డ్రైవర్ కు కొత్త నెంబర్





*ఇల్లందు, ఫిబ్రవరి 24, ప్రజాజ్యోతి:*

జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఇల్లందు పట్టణంలోని ఆటోలకు కొత్త స్టిక్కరింగ్ ఇవ్వడం జరిగిందని ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రభాను తెలిపారు. ఆదివారం ఆటో అడ్డా వద్ద జరిగిన కార్యక్రమంలో డిఎస్పి మాట్లాడుతూ ప్రతి ఆటో, డ్రైవర్ కు కొత్త నెంబర్ తో పాటు డ్రైవర్, ఓనర్ వివరాలు బండి నెంబర్ తో పాటు అన్ని నోట్ చేయడం జరిగిందన్నారు. అదేవిదంగా ప్రతి అడ్డా నుండి సీరియల్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఆటోకు ఇచ్చిన కొత్త నెంబర్ జిల్లాలో ఎక్కడ తిరిగినా గాని ఈ నెంబర్ ను ఈజీగా గుర్తించడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్క ఆటో డ్రైవరు కొత్త స్టిక్కర్ ను ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ బత్తుల సత్యనారాయణ, ఎస్ఐ సూర్య, సిబ్బంది పాల్గొన్నారు.

# సేవాలాల్ మహారాజ్ మహనీయుడు

**ఇల్లందు, ఫిబ్రవరి 24, ప్రజాజ్యోతి:**





బంజారాలతో పాటు అన్ని కులాలకు మంచి బోధనలు చేసి ఆదర్శంగా నిలిచిన మహనీయుడు సంతు సేవాలాల్ మహారాజ్ అని ఎమ్మెల్యే కోరం కనకయ్య, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ లు పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని జెకె కాలనీ బ్లాక్ డైమండ్ స్టేడియంలో సేవాలాల్ 286వ జయంతి ముగింపు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లంబాడాల అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడిన వ్యక్తి సేవాలాల్ అన్నారు. కొండలు, కోనలపై ఉన్న వారిని విద్య, వైద్యం, సామాజిక, రాజకీయ రంగాలలో ఎదగాలని తపించిన వ్యక్తి సేవాలాల్ అన్నారు. అదే విధంగా లంబాడాలకు క్షేత్రస్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకు ఉద్యోగాలు రావాలంటే ఎనిమిదో షెడ్యూల్లో కలపాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపారు. రానున్న తరానికి గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలు తెలిసే విధంగా పెద్దలు నేర్పాలని సూచించారు. సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని పిలుపునిచ్చారు. ముందుగా స్థానిక గోవింద్ సెంటర్ నుంచి భారీ ర్యాలీ నిర్వహించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, నాయకులు మడుగు సాంబమూర్తి, దొడ్డ డానియల్, బోళ్ళ సూర్యం, మండల రాము, పలువురు బంజారా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రుణాల జప్తుల పేరిట రైతుల ఇండ్ల పై దాడులు ఆపాలి

### తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ

**ములకలపల్లి, ఫిబ్రవరి 24 , ప్రజాజ్యోతి:**



రుణాలు జప్తుల పేరిట డిసిసిబి బ్యాంకు అధికారులు రైతుల ఇండ్ల పై చేస్తున్న దాడులను ఆపాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని తెలంగాణ రైతు సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత సంవత్సరంలో డిసిసిబి బ్యాంక్ అధికారులు రైతుల ఇళ్లల్లోకి చొరబడి ఇండ్లల్లో ఉన్న సామాన్లు, టీవీలు, బెడ్లు, పరుపులు, వంటి వివిధ సామాగ్రిని అక్రమంగా తీసుకొచ్చిన డిసిసిబి బ్యాంక్ అధికారులపై చర్యలు తీసుకోవాన్నారు. డిసిజిబి బ్యాంకు మేనేజర్ రైతులను మానసికంగా ఒత్తిడి చేస్తే ప్రతిఘటన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రైతు రుణాల జప్తుల పేరుతో మైకు ప్రచారం చేస్తూ రైతులను మానసికంగా ఒత్తిడి చేస్తూ రైతులను మానసికంగా వేధింపులకు గురి చేస్తున్న డిసిసిబి బ్యాంక్ అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జప్తుల పేరుతో రైతులను వేధింపులకు గురి చేస్తే చూస్తూ ఊరుకోమని రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమ పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు. జప్తు చేసిన సామాగ్రిని తిరిగి రైతులకు అప్పజెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి ఊకంటి రవికుమార్, వర్షా శ్రీరాములు, గోపగాని లక్ష్మీ నరసయ్య, గొగ్గల ఆదినారాయణ, సోయం కృష్ణ, భూక్య శ్రీదేవి, గడ్డం వెంకటేశ్వర్లు, శనగాని వినోద్, కొర్సా వెంకటేశ్వర్లు, పెంకె భద్రం, మోటా వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.


# అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి




**ఇల్లందు, ఫిబ్రవరి 24, ప్రజాజ్యోతి:**

మార్చి 8న జరగనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని సేవ అధ్యక్షురాలు వి.రమ తెలిపారు. ఆదివారం స్థానిక వైసీఓఏ క్లబ్ లో జరిగిన సమావేశంలో సేవ అధ్యక్షురాలు మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సేవా సమితి సభ్యులు, సేవా ట్రైనర్స్, సింగరేణి మహిళా ఉద్యోగులు, ఉద్యోగ కుటుంబ సభ్యులకు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆట, పాటలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మహిళలందరూ అధిక సంఖ్యలో పాల్గొని ఈ వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిజియం (పర్సనల్) జీవి. మోహన్ రావు, సీనియర్ పర్సనల్ అధికారి కె. సాయి స్వరూప్, సేవ సెక్రటరీ సులక్షణ, సేవా మెంబర్లు, ట్రైనర్స్, సింగరేణి స్కూల్ టీచర్లు పాల్గొన్నారు.

# రాజుతండా లో పట్టపగలు ఇంట్లో చోరీ





**టేకులపల్లి, ఫిబ్రవరి 24,ప్రజాజ్యోతి :**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం చింతల్లంక పంచాయతీ రాజు తండాలో సోమవారం ఇంట్లో పట్టపగలు చోరీ జరిగింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం..మెంతెన శేషగిరి అనే వ్యక్తి ఆర్ఎంపి వైద్యుడు సొంత పనుల నిమిత్తం భార్య,భర్తలు ఇద్దరు వేరే ఊరెళ్ళారు. ఇంటికి తాళం వేసిన ఇంటిలో తాళం పగలగొట్టకుండానే చొరికి పాల్పడ్డారు.ఇంటి వెనుకాల నుంచి మెస్ డోర్ పగలగొట్టి, తలుపు గడియ తీసి ఇంట్లోకి ప్రవేశించారు.బీరువాలో ఉన్న రెండు తులాల బంగారం, రూ.70 వేల నగదు అపహరించారని బాధితుల తెలిపారు.విషయాన్ని తెలుసుకున్న ఇంటి యజమాని శేషగిరి ,భార్య శ్వేత వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చినట్టు తెలిసింది. పోలీసుల రంగ ప్రవేశం చేసి దొంగతనం పై విచారణ చేపట్టారు. సంఘటన ప్రదేశానికి క్లూస్ టీమ్ చేరుకొని ఆధారాలను సేకరిస్తున్నారు.